

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 1 ఏప్రిల్ 2025 10 పేజీలు

# భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా రంజాన్ వేడుకలు



## - శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా జిల్లా కేంద్రంలో , గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆనందో త్సాహల మధ్య రంజాన్ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలలో ఈద్ నమాజ్ ను ఆచరించారు. గత నెల రోజులపాటు పవిత్రమైన ఉపవాస దీక్షలు పాటించి అల్లాహ్ మెప్పుకోసం చివరి రోజైన శవ్వాళ నెల మొదటి రోజును ఈద్-ఉల్-ఫితర్ పండగ రోజున ప్రత్యేకమైన ప్రార్ధనలు నిర్వహించారు. కుల మతాల కతీతంగా శాంతి సామరస్యం పరిణవిల్లాలని ప్రతి మనిషి లోపల మానవత్వ బీజాలు జనజీవాలు పునర్జన్మ నివ్వాలని ఒక మనిషి సాటి మనిషి పట్ల ప్రేమ అనురాగం గౌరవం మర్యాద ఇచ్చిపుచ్చుకునేలా ప్రతి ఒక్కరికి జ్ఞానోదయం కలిగించాలని అల్లాహ్‌ను ముస్లింలు ప్రార్ధించారు. ఈద్ ముబారక్ అంటూ ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని పరస్పరం పండుగ శుభా కాంక్షలు తెలుపుకున్నారు. పరమత సహనం పాటిస్తూ మనిషి మానవత్వ కోణంలో జీవించాలని శాంతి సందేశాన్ని ముస్లిం మత గురువులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు ముస్లిం సోదరులను ఈద్గాల వద్ద కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. (వివరాలు లోపలి పేజిల్లో)







### రాజీవ్ యువ వికాస
# పథకానికి అర్హులందరు

## - దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు
## - రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల (మిగతా 2లో)



### కరీంనగర్ నగర ప్రజలకు
# త్రాగునీటి సమస్యను తీర్చండి

- ఎల్ఎండిలో నీరు నింపకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలతో ధర్నా
- గత పదేళ్ల కాలంలో కరీంనగర్లో ఎలాంటి త్రాగునీటికి ఇబ్బందులు పడలేదు
- జీవో నెంబర్ 885 ద్వారా ఎల్ఎండిలో 13 టీఎంసీల నీరు ఉండేటట్టు చర్యలు
- మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగర ప్రజలకు త్రాగునీటి సమస్యను తీర్చండని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని కోరారు. రాబోవు మూడు నెలల్లో కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే (మిగతా 2లో)



### రూ.3.46 కోట్లతో సింగరేణి నూతన
# నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ఏర్పాటు

**సూర్య సెంటినరీ కాలనీ**

- వైద్య రంగంలో నర్సుల పాత్ర చాలా గొప్పది
-సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ 2లో



# రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులందరు

(మొదటి పేజి తరువాయి)

నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా నుండి మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, డిటిడిఓ పవన్ కుమార్, డిఆర్డిఓ శ్రీధర్ పాల్గొన్నారు.

## రూ.3.46 కోట్లతో సింగరేణి నూతన

# నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ఏర్పాటు

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు నూతనంగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల భవనాన్ని సోమవారం చైర్మన్ %ద% మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. సిఎంఓ పి.సుజాత అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చైర్మన్ %ద% మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం, విశిష్ట అతిధులుగా డైరెక్టర్(ఈ%ద%ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్(పి%ద%పి %ద% పా) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ మరియు కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటాచారి లు హాజరైనారు. ఈ సందర్భంగా సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు నూతనముగా రూ.3.46 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ని ప్రారంభించుకోవడం చాలా సంతోషకరం అని తెలిపారు. వైద్య రంగంలో నర్సుల పాత్ర చాలా గొప్ప అని, పేషెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన దగ్గర నుండి డిశ్చార్జ్ అయ్యే వరకు ఎంతో అంకిత భావముతో సేవ చేస్తారని, అలాంటి కోర్సును సింగరేణి నర్సింగ్ కళాశాల నందు విజయవంతముగా 1960 సంవత్సరం నుంచి నిర్వహించుకుంటున్నామని, మన నర్సింగ్ కళాశాల లో విద్య పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులు మొత్తం 825 మందిలో 500 మంది సింగరేణి సంస్థలో, 200 మంది విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రులలో, 153 మంది విదేశాల్లో ,ప్రైవేటు ఆసుపత్రులలో ఉద్యోగం పొందారని, 54 మంది ప్రస్తుతం కళాశాలలో చదువుతున్నారని, 21 మంది పరీక్షలు వ్రాసి ఫలితాల గురించి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న జిఎన్ఎం నర్సింగ్ కోర్సు తో పాటు బిఎస్సి నర్సింగ్ కోర్సు ను కూడా ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తామని, సింగరేణి ఉద్యోగుల పిల్లలతో పాటు ఇతర ఏరియాల పిల్లలకు కూడా నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించటమే మన లక్ష్యం అని తెలిపారు. సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయంలో ముందు వరుసలో ఉంటుందని కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు మన సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునికరించుకున్నామని, అదే విధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వలే సింగరేణి సంస్థలో పనిచేసే డాక్టర్లు, నర్సులు మరియు ఉద్యోగులు మరింత దృఢనిశ్చయం తో పని చేయాలని తద్వారా రోగులకు బయట ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా మన దగ్గరనే రోగ నిర్ధారణ చేసి మెరుగైన వైద్యం అందించగలమని తెలిపారు. త్వరలో మెయిన్ హాస్పిటల్ నందు సిటి మరియు ఎంఆర్ఐ స్కాన్ ను ప్రారంభించు కోబోతున్నామని, మన ఆసుపత్రులలోనే కీళ్ల మార్పిడి ఆపరేషన్లను కూడా విజయవంతంగా నిర్వహించుకున్నామని తెలిపారు. సింగరేణి లో మెయిన్ హాస్పిటల్ ఒక కీర్తి కిరీటం అని, ఆ కీర్తిని ఇనుమడింప చేసేందుకు సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు సేవలను మెరుగుపర్చడానికి సింగరేణి సంస్థ ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు(ఈ%ద%ఎం), కొప్పుల వెంకటేశ్వర్లు(పి%ద%పి %ద% పా), ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి, సిఎంఓ పి.సుజాత, జిఎం(పర్సనల్, వెల్ఫేర్, ఐఆర్%ద%పిఎం) కవితా నాయుడు, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం(సెంట్రల్ వర్క్ షాప్) ఎన్.దామోదర రావు, జిఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ, ఏసిఎంఓ ఎం.ఉష, ఏజిఎం(ఈ%ద%ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, డివైసిఎంఓ జి.సునీల, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, డాక్టర్ మాలతి, నర్సింగ్ సూపరింటెండ్ మేట్రన్ మిస్ శాలి, నర్సింగ్ కాలేజీ సిబ్బంది రేణుక, ఇతర అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఆర్మీకి ఎంపికైన యువకుడికి సన్మానం

సూర్య,చొప్పదండి



చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన వెనువెంక మాధవి, బాబు ల కుమారుడు శాత్విక్ ఆర్మీకి ఎంపికయ్యాడు. ఈ సంద ర్భంగా మునిగాల చందు గౌడ్ ఆధ్వర్యంలో శాత్విక్ ను,వారి తల్లితం డ్రులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మా గ్రామస్తుడు దేశ సేవలో పాలుపంచుకుంటున్నందుకు గర్వాంగా ఉందని వారు హర్ష్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు తిరుపతి రెడ్డి,తోడేటి దావీదు, ఉపసర్పంచ్ కిట్టు గౌడ్. బత్తిని రంజిత్,పులి పర్శి,గొల్లపల్లి నరేష్,పులి తిరుపతి, మునిగాల శ్రీనివాస్,కొండ వెంకటేష్,దాడి శ్రీనివాస్, శనిగరం శ్రీనివాస్,నాంపల్లి మల్లేష్,బత్తిని ప్రభాకర్, కొండ రాము, కెళ్లేటి శ్రవణ్, మునిగాల అనిల్ పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

సూర్య, వీణవంక



తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన మ్యాడగోని మొగిళి (55) సోమవారం ఉదయం వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కుతుండగా మోకు జారి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గీత వృత్తి పైన ఆధారపడి జీవించే ఒక నిరుపేద గౌడ కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో చెట్లు ఎక్కలేని పరిస్థితిలో ఉండడంతో కుటుంబ పోషణ కొరకు ప్రభుత్వమే ఆర్థిక సహాయం, ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్ కోరారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ వేడుకలు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలలో పవిత్ర రంజాన్ పండుగ వేడుకలను సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధల తో సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత గురువులు రంజాన్ పండుగ సందర్భంగా పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు. ఖురాన్ లో చెప్పిన విషయాలను తూచా తప్పకుండా ప్రతి ముస్లిం పాటించాలని అన్నారు. శాంతియుతంగా జీవించాలని, పేదలకు సాయం చేయాలని, ప్రజలందరూ ధనిక, పేద తేడా లేకుండా పండుగ జరుపుకోవాలని తెలిపారు. ప్రార్థనల అనంతరం చిన్న, పెద్ద తేడా లేకుండా ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. అనంతరం పూర్వికుల సమాధుల వద్ద ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మత గురువు ముఫ్తీ షాకీర్, ముస్లిం నాయకులు ఎండి. ముజాహిద్ హుస్సేన్, ఎండి. జలాలుద్దీన్ అక్బర్, కరీం, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగర ప్రజలకు త్రాగునీటి సమస్యను తీర్చండి

(మొదటి పేజి తరువాయి)

పరిస్థితి ఉన్నందున పరిష్కారం చూపాలని సోమవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి లోయర్ మానేరు డ్యామ్ ను మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సందర్శించినారు. ఈ సందర్భంగా డ్యామ్ కు చేరుకున్న ఎమ్మెల్యే మొదటగా డ్యామ్ లోని నీటిమట్టాన్ని పరిశీలించి, అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పక్షాన కరీంనగర్ నగరానికి త్రాగునీటిని సరఫరా చేసే ఎల్ఎండిని సందర్శించడం జరిగిం దని, ఈ ఎల్ఎండి ద్వారా కరీంనగర్ నగరానికి త్రాగునీటి సరఫరాతో పాటు, దిగువ ప్రాంతమైన సూర్యాపేట వరకు త్రాగునీరు సాగునీరు అందిస్తుందన్నారు. అంతేకాకుండా కరీంనగర్ చుట్టుపక్కల గల 12 లక్షల మందికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటినందిస్తుందని తెలిపారు. అయితే గత సమైక్య పాలనలో 2012 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం రాకముందు. నీటి సమస్యలపై యుద్ధాలు జరిగేవని, అందులో భాగంగా ఎల్ ఎం డి నుండి దిగువ ప్రాంతానికి నీరు విడుదల చేయడాన్ని తానే స్వయంగా అడ్డుకొని ఇసుక బస్తాలు వేసిన సంఘటనను గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితి మళ్లీ రాకుండా చూసుకోవాలని ప్రభుత్వానికి హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల పాలన కాలంలో ఏనాడు నీటి కోసం ఏ నాయకులు కూడ నిరసన వ్యక్తం చేసిన దాఖలాలు లేవన్నారు. 10 సంవత్సరాల పాటు ఎల్ ఎం డి. నిండుకుండగా ఉంచేందుకు కెసిఆర్ ప్రభుత్వం జీవో నెంబర్ 885 ను అక్టోబర్ 30 వ తారీఖు 2017వ సంవత్సరంలో విడుదల చేసిందని తెలిపారు. ఈ జీవో ద్వారా ఎల్ఎండిలో ఎప్పుడు 13 టీఎంసీల నీరు నిలువ ఉండేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిరోజు నీటి సరఫరా చేసామని, అదేవిధంగా 24 గంటల నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కానీ ప్రస్తుతం లోయర్ మానేరు డ్యామ్ లో సుమారు 5.7 టీఎంసీల నీరు నిల్వ ఉందని గత పది సంవత్సరాల కాలంలో ఏనాడు ఈనెల 31 వ తారీకున ఇంత తక్కువగా నీటిమట్టాన్ని చూడలేదన్నారు. ఎల్ ఎం డి లో ఉన్న నీటిని కిందికి తరలించడం తప్ప ఎగువ ప్రాంతంలో గల మిడ్ మానేరు, ఎల్లం పల్లి, ఎస్ ఆర్ ఎస్ పి నుండి ఎల్ ఎం డి కినీటిని తీసుకురావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 5.7 టిఎంసి నీళ్లలో 2.5 నీళ్లు డెడ్ స్టోరేజ్ గా ఉంటుందని... మిగతా 3.2 టీఎంసీ నీళ్లు మాత్రమే ఉంటాయని ఈ నీటి ద్వారా ఏప్రిల్ మే జూన్ మాసాలలో కరీంనగర్ ప్రజలకు త్రా గునీటిని అందించడం సాధ్యం కాదన్నారు. సూర్యాపేటకు ఈరోజు వరకే నీళ్లు పంపేది ఉండే కానీ అక్కడున్న పంట పొలాలకు చివరి తడి అందించడం కొరకు మూడు రోజులపాటు నీళ్లను వదులుతున్నారని, అయితే దిగువ ప్రాంతానికి నీటిని పంపించడంలో మేము వ్యతిరేకించడం లేదు కానీ, ఎగువ ప్రాంతం నుండి నీటిని తీసుకువచ్చి ఎల్ ఎం డి నింపి దిగువ ప్రాంతానికి నీటిని పంపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గతంలోనే 3.3 టీఎంసీ నీరు ఉంటుందని ఇరిగేషన్ ఎస్.ఈ. కమిషనర్ కు లేఖ రాసారని కానీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ త్రాగునీరుపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తాను సాగునీటి పై త్రాగునీటిపై అసెంబ్లీలో మాట్లాడినట్టు తెలిపారు. గత నెల రోజులుగా ప్రతిరోజు నీటిని సరఫరా చేయడం లేదని, రోజు విడిచి రోజు నీటి సరఫరా చేస్తున్నారన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రాంతంలో సాగునీటిని వదలక పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం త్రాగునీరు అయిన అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, వాల రమణారావు, మేచినేని అశోక్ రావు, బోనాల శ్రీకాంత్, ఐలేందర్ యాదవ్, కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, దుర్శేడు మాజీ ఉపసర్పంచ్ సుంకిసాల సంపత్ రావు, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుడా మాజీ డైరెక్టర్ నేతి రవివర్మ, నాయకులు నారదాసు వసంతరావు, వొద్నాల రాజు, గడ్డం ప్రశాంత్ రెడ్డి, చల్లోజు శ్రీనివాస్, పలువురు బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

మంగళవారం 1 ఏప్రిల్ 2025



# రంజాన్... అలయ్... బలయ్‌జి...

**- ఘనంగా రంజాన్ వేడుకలు - ఈద్గా, మజీద్‌ల వద్ద ప్రార్థనలు**
**- భక్తి శ్రద్ధలతో అల్లాహ్‌ను కొలిచిన ముస్లిం సోదరులు**
**- ముస్లింలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు**

**సూర్య, వేములవాడ**

ముస్లింలు పవిత్రంగా భావించే ప్రేమ, మానవత్వం, త్యాగానికి ప్రతీక అయిన రంజాన్ పండుగ వేడుకలు పట్టణంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే పవిత్ర స్థానాలు ఆచరించి, కొత్త బట్టలు ధరించి, ఈద్గా, మజీదుల వద్దకు చేరుకున్నారు. భక్తి శ్రద్ధలతో సమాజ్ ఆచరిస్తూ అల్లాహ్‌ను కొలిచారు. అనంతరం ఒకరికి ఒకరు అలయ్ బలయ్‌లతో ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

**- వెల్లివిరిసిన మత సామరస్యం**

రంజాన్ పండుగ వేళ మత సామరస్యం వెల్లివిరిసింది. ఈ వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని, ముస్లిం సోదరులను ఆత్మీయ ఆలింగనం చేసుకొని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సెల్ఫీలతో రంజాన్ పండుగ శోభను





తెచ్చారు.

**- వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని వేములవాడ పట్టంలోని ఈద్గా వద్ద ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రంజాన్ వేడుకలలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేశారని రంజన్ పండగ దానం, సేవా స్ఫూర్తి వంటి అత్యున్నత విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. త్యాగం, కరుణ, శాంతి, ప్రేమ, సామరస్యాన్ని చాటే రంజాన్ పండుగను క్రమశిక్షణతో, ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముస్లీంలకు



సోదరులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి దిశగా సాగుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశానికి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామని , ముస్లిం సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, సయ్యద్ బాషా, అబ్దుల్ రజాక్, మహమ్మద్ అన్వర్, సయ్యద్ రసూల్, మహ్మద్ రఫీ, సయ్యద్ అలీలు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు...

**- ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు - హాజరైన రాష్ట్ర వక్ఫ్ బోర్డు చెర్మన్ అజ్మాతుల్లా హుస్సేన్**

**సూర్య గంభీరావుపేట**

రంజాన్ పండగను ముస్లింలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గతించిన తమ కుటుంబస భ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోజరిగిన రంజాన్ వేడుకలలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అద్మతుల్లా ఉస్సేన్ పాల్గొన్నారు. ఈద్గా వద్ద ప్రార్థనలు చేయించి రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**- నర్మాలలో...**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ఈదుల్ ఫీతార్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఆఫీస్ సయ్యద్ ఉస్మాన్ పవిత్ర రంజాన్ గురించి వివరించారు. ఇతరులతో కలిసిమెలిసి ఐక్యమత్యంతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ మాట్లా



డుతూ గ్రామంలో హిందూ ముస్లిం సోదరులు కలిసిమెలిసి ఉండాలని ఇతర మతాలను ఆచా రాలను గౌరవించాలని పవిత్ర రంజాన్ మాసంలో పలువురు హిందూ సోదరులు ఇఫ్తార్ విందు ఇచ్చి ఐక్యతను చాటి చెప్పారని అన్నారు. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ తోఫా అందించిన దార్ల సందీప్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని పేద ముస్లింలకు 34వ వార్డు మాజీ కౌన్సిలర్ దార్ల సందీప్ రంజాన్ తోఫా అందించారు. ఆదివారం 34వ వార్డులో జరిగిన ఒక కార్యక్రమంలో 15 మంది పేద ముస్లిం కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకులు,మాజీ కౌన్సిలర్ దార్ల సందీప్ నిత్యవసర సరుకులతో కూడిన రంజాన్ తోఫా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షను ఆచరించి రంజాన్ పర్వదినాన్ని జరుపుకుంటున్న ముస్లింలకు తోఫా అందించడం ఆనందంగా ఉందన్నారు. మహమ్మద్ ప్రవక్త ప్రవచించిన విధంగా ప్రజలందరూ పరమత సహనంతో,అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో తమ ప్రభుత్వం పేద ముస్లింలందరికీ రంజాన్ తోఫా అందజేసేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ముస్లింల పట్ల పక్షపాతం చూపిస్తుందని ఆరోపించారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు

## లక్ష్మీనరసింహస్వామి మండపం వద్ద ప్రత్యేక పూజలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం ఎర్రగడ్డ తండా గ్రామం మైసమ్మ తల్లి భక్తురాలు జ్యోతి బాయ్ ఆధ్వర్యంలో ఎర్రగడ్డ తండా లక్ష్మీనరసింహస్వామి మండపం వద్ద కుంకుమ పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రంగంపేట స్వాములు,ఎర్రగడ్డ తండా ప్రజలు,బానోత్ పంతులు,మాలోత్ గంగారాం,భూక్య జగ్మాల్ బానోత్ రాజు,బానోత్ శ్రీనివాస్ నాయక్,బానోత్ మోహన్,రమేష్,తిరుపతి,రాజు,సంగు,భీంజీ,బంతిలాల్,జలపతి,నవీన్, కిషోర్ గజన్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య బోయినపల్లి**



పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ గొప్ప పండగా ముస్లింలందరికీ పవిత్ర ఖురాన్ మార్గదర్శకమైందన్నారు. అలాంటి ఖురాన్ ఆవిష్కృతమైన సందర్భమే పవిత్ర రంజాన్ అని తెలియజేశారు. ఈ సందర్భంగా బోయినపల్లి మండల తడగొండ ముస్లిం సోదరులు ఎమ్మెల్యే సత్యమును కలిసి ఈద్ ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హుస్సేన్,హైమద్ హుస్సేన్, రఫీ,హకిబ్, మొయినోదిన్, లతిప్,హామీద్,సమీర్, సాధుల్లా, అజిద్,ఆఫ్రిధ్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మజిదులు, ఈద్గాల వద్ద భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**సూర్య బోయినపల్లి**



మండలంలో తడగొండతో పాటు పలు గ్రామాల్లో రంజాన్ పండుగ వేడుకలు సోమవారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజిదు,ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామాలలో మజిదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేయగా వివిధ పార్టీల రాజకీయ నాయకులు, గ్రామస్తులు చేరుకొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సహకార సంఘాలతో రైతులకు ఆర్థికాభివృద్ధి

**- సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు**

**సూర్య కోనరావుపేట**

సహకార సంఘాలతోనే రైతులు వ్యవసాయంలో ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం కొలనూర్ సింగిల్ విండో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాజేశం సంఘం ఆదాయ,వ్యయాలను సభ్యులకు రైతులకు చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటీ ప్రహరీ గోడతో పాటు, సుద్దాలలో ఎరువుల గోదాంలను నిర్మించుకోవడం జరిగిందన్నారు. సహకార సంఘాలు రైతుల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటున అందిస్తాయన్నారు. రైతులు సకాలంలో రుణాలను చెల్లించి సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ధాన్యం సేకరణలో ఎలాంటి కొర్రీలు లేకుండా ధాన్యాన్ని సేకరించాలని రైతులు కోరారు. కొనుగోల కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు, సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశవేని మహేశ్, డైరెక్టర్లు సత్యనారాయణ రావు, ఇప్ప రాములు, నాగిరెడ్డి, జవ్వాజి దేవయ్య, శ్రీని వాస్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, వెంగలి వెంకన్న, మల్లారెడ్డి, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
మంగళవారం 1 ఏప్రిల్ 2025


# రూ. 350 కోట్లతో జగిత్యాల పట్టణ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

**- 35 కోట్ల రూపాయలతో అర్బన్ కాలనీ లో మౌలిక వసతుల ఏర్పాటు**
**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్**
**- 90 మంది లబ్ధిదారులకు 29 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం 350 కోట్లఅంచనాతో ప్రక్రియ దాదాపు పూర్తి అయింది అని, వచ్చే నెల 4న ఉన్నత అధికారులతో డిల్లీ లో సమావేశం ఉందని తాను ప్రత్యక్షంగా హాజరు అవుతున్నా అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 29 లక్షల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల డబల్ బెడ్ రూం ఇండ్ల కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో 35 కోట్లను మంజూరు చేసి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందనీ తెలిపారు. 5 వేల ఇండ్లు దాదాపు 20 వేల మంది ప్రజలు నూకపల్లి ఇందిరమ్మ కాలానికి



వెళ్తారనీ నూకపల్లి ఇందిరమ్మ కాలనీనీ జగిత్యాలలో కలపడం కోసం క్యాబినెట్ ఆమోదం, అసెంబ్లీ ఆమోదం,గవర్నర్ ఆమోదం కూడా తెలపడం జరిగిందని వెల్లడించారు. జగిత్యాల పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం 350 కోట్లఅంచనాతో అధికారుల ప్రక్రియ దాదాపు పూర్తి అయింది అని, వచ్చే నెల 4న ఉన్నత అధికారులతో డిల్లీ లో సమావేశం ఉందని తాను ప్రత్యక్షంగా హాజరు అవుతున్నా అని అన్నారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో కలిసి పనిచేసి నిరంతరం కృషి చేస్తా ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కేంద్రంలో క్రిటికల్ కేర్ యూనిట్ సైతం త్వరలోనే ప్రారంభం కానుందని, రాష్ట్ర ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు ప్రధాన అంశాలు అజెండాగా పరిపాలన సాగుతుందని వివరించారు. ఉచిత విద్యుత్,500 గ్యాస్ సరఫరా,సన్న బియ్యం, ఇందిరా క్రాంతి భవనం,రుణాలు, రాజీవ్ యువ వికాసం,ఇందిరమ్మ ఇళ్లు,ఉపాధి ఇలా అనేక కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ పాలనను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, క్యాదాసు నాగయ్య, బాలే శంకర్, తాజా మాజీకౌన్సిలర్ లు పంబాల రాము, జగదీష్, దుమల రాజ్ కుమార్,కో ఆప్షన్ సభ్యులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా ఈద్ ఉల్ ఫితర్

**- ముస్లింలకు ప్రముఖుల శుభాకాంక్షలు - వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల**

**సూర్య మెట్‌పల్లి**

డివిజన్ కేంద్రంతో పాటు మల్లాపూర్ ఇబ్రహీం పట్నం మండలాలలో ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. డివిజన్ పరిధిలోని ఈద్గా ల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలకు ప్రముఖులు పండగ శుభాకాంక్షలు తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావుపేట్ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్ధనల అనంతరం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, మున్సిపల్ కమిషనర్ మోహన్, కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి కరమ్ చంద్,మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,పుప్పాల



లింబాద్రి, పలువురు కౌన్సిలర్‌లు, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

**- బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ముస్లింల అభివృద్ధి**
**- మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారని. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా డివిజన్ కేంద్రంలోని వెంకట్రావుపేట్ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల లో ఆయన పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం కేసీఆర్, మైనారిటీ గురుకులాలు, కళాశాలలు ఏర్పాటు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల అభివృద్ధిని విస్మరిస్తుందని 15 నెలల పాలనలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదన్నారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**- మసీదులలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు**
**- శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఈద్గా మైదానంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పండుగ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరుల ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ లు ముస్లిం సోదరులను కలుసుకొని పండగ శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట. మాజీ కౌన్సిలర్స్ సీనియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.



**- రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ఈద్గా మైదానంలో రంజాన్ ప్రార్థనల అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముస్లిం మైనార్టీ సోదరులను ఆలింగనం చేసుకుని పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్,



క్యదసు నాగయ్యా,బాలే శంకర్, పంబాల రాంకుమార్, దుమాల రాజ్ కుమార్, శరత్ రావు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఖుతుబ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ, చైర్మన్ టి పి సి సి డెలిగేట్ మెంబర్

**సూర్య మెట్‌పల్లి**



రంజాన్ పర్వదినం సందర్భంగా టీపీసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాష, పాత్రికేయుడు మహ్మద్ అజీమ్‌లకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖుతుబోద్దిన్ నివాసానికి వెళ్లి పండగ సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముజీబ్, రహీముద్దీన్, రిజ్వాన్, అన్ను, ఆబుజర్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,మల్లాపూర్ మండల ఫిషర్మన్ అధ్యక్షులు రొద్ద రాజు, వెంకట గిరి,బైండ్ల శ్రీకాంత్,కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలి పరామర్శ

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం తుంగురు గ్రామనికి చెందిన చెప్పాల సునీల్, సీనియర్ నాయకులు గాజుల సత్యం తండ్రి, సేవ్వ శ్రీనివాస్, నరసింహుల పల్లె గ్రామానికి చెందిన జుంజురు సాగర్ కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి సోమవారం పరామర్శించారు. వారి వెంట బీర్పూర్ మండల అధ్యక్షులు అడెపు నర్సయ్య, బీర్పూర్ మండల ఇంచార్జ్ పాత రమేష్,శ్రీపతి రమేష్,మహేష్ యాదవ్, కందుకూరి లక్ష్మణ్, ఓగుల అజయ్, లింగన్న బండారి రవి, లింగన్న, శేఖర్ తదితరులు వున్నారు

## ఈత చెట్టుపై నుండి జారి పడి గీత కార్మికుని మృతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం తక్కల్ల పల్లి గ్రామానికి చెందిన దాసరి లచ్చయ్య (54) సోమవారం ప్రమాద వశాత్తు గ్రామ శివార్లలోని ఈత చెట్టుపై నుండి జారిపడి మృతి చెందాడు. మృతుడి భార్య దాసరి మల్లమ్మ పిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సీనియర్ కార్యకర్తలకు అండగా నిలబడాలి

**సూర్య మల్లాపూర్**



అనేక కష్ట నష్టాలను ఓర్చుకుని కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషిచేసిన సీనియర్ కార్యకర్తలకు గుర్తింపునివ్వాలని మల్లాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్‌ను సోమవారం కోరారు. ఈ సందర్భంగా కార్య గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ప్రతిపక్షంలో వున్నాము. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పిటికి ప్రతిపక్ష పాత్రనే వున్నట్లుంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసి రిజర్వేషన్ కల్పిస్తున్నందున తమకు అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం కొమిరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తకి అండగా వుంటానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కటకం గంగారెడ్డి, జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు, సీనియర్ నాయకులు తేలు నరేష్, జావిడి రాజారెడ్డి, గంగుల శ్రీనివాస్, పుప్పాల వినోద్, నరసయ్య రత్నం నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా విహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

**సూర్య ఎండపల్లి**

మండలంలోనీ ముంజంపల్లి తధితర గ్రామాల్లోవిహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎన్ఆర్ఐ వాళ్ల హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య అంబరాన్ని తాకాయి, అభిమానులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు, తమ సొంత గ్రామంలో జన్మదిన వేడుకల సందర్భంగా వారి తల్లిదండ్రులు, వ్యాల అనసూర్య రామ్ రెడ్డి,ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





# పరువు కాదు... కుట్రపూరిత హత్య...

**- సాయి కుమార్ హంతకులను కఠినంగా శిక్షించాలి**
**- కేసు విచారణకి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి**
**- పౌరహక్కుల, ప్రజా సంఘాల డిమాండ్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోటలో మార్చి 27న ప్రేమ పేరుతో హత్యకాబడ్డ పూరెళ్ళ సాయి కుమార్‌ది పరువు హత్య కాదని, కుట్రపూరితంగా చేసిన హత్యేనని పౌరహక్కుల, విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు అన్నారు. హత్య జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం మృతుని కుటుంబ సభ్యులతో వివరాలు సేకరించారు. అనంతరం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ ముప్పిరితోట గౌడ కులంకు చెందిన పూరెళ్ల పరుశరాములు-జ్యోత్స్నల కొడుకు సాయి కుమార్ పదవ తరగతి పూర్తి చేసి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని, అదే గ్రామం ముదిరాజ్ కులానికి చెందిన ముత్యం సమత-సదయ్యల కూతురు గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారని నిజనిర్ధారణ తేలిందని వివరించారు. ఈ ప్రేమ వ్యవహారం ఇరు





కుటుంబాల సభ్యులకు, గ్రామస్తులకు ముందే తెలుసున్నారు. అమ్మాయి చదువు పూర్తయిన తర్వాత పెళ్లిచేసుకుందాం అని అనుకుంటున్న క్రమంలో ప్రేమ వ్యవహారం, పెళ్లి ఇష్టం లేని అమ్మాయి తల్లిదండ్రులు ముత్యం సదయ్య, సమత, రంగాపూర్ గ్రామానికి చెందిన అమ్మాయి మేన మామ సిద్ద సారయ్య, అదే గ్రామానికి చెందిన చీకటి మల్లయ్య అతని కొడుకు చీకటి హరీష్ ల ప్రోధ్బలంతో హత్యకు కుట్రాపన్నారని పేర్కొన్నారు. స్నేహితులతో కలిసి తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న సాయి కుమార్‌ను విచక్షణ రహితంగా గొడ్డలితో నరికి చంపారని తమ విచారణలో తేలిందన్నారు. గతంలో రెండు సార్లు సాయి కుమార్ పై దాడి జరిగినా పోలీసులు స్పందించలేదని, హరీష్ కు తన కూతరును ఇచ్చి పెళ్లి జరిపించాలని కుట్రతో సాయి కుమార్ ను చంపారని ఇది ముమ్మాటికీ పరువు హత్య కాదన్నారు. ప్రేమ పేరుతో జరిగిన ఈ హత్యను పౌరహక్కుల సంఘం, విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, దళిత లిబరేషన్ ఫ్రంట్‌లుగా ప్రజా సంఘాలుగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అమ్మాయి తల్లిదండ్రులు ముత్యం సదయ్య-సమత, మేనమామ సిద్ధ సారయ్య, చీకటి మల్లయ్య, హరీష్‌లలో ముగ్గురిని మాత్రమే అరెస్ట్ చేసారని కీలక వ్యక్తులు చీకటి మల్లయ్య, హరీష్ లను ఇంత వరకు అరెస్ట్ చేయలేదని వారు ఆరోపించారు. సమాజంలో ప్రేమ, కులం, మతం పేరుతో జరిగే పరువు హత్యలు, దాడుల నివారణకు ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు,యువత, విద్యార్థులలో మార్పు తీసుకురావడం కోసం గ్రామ,మండల,జిల్లా స్థాయి వరకు ప్రజలు, ఉన్నతాధికారులు పోలీసులు, ప్రజాసంఘాలతో ఒక కమిటీ ఏర్పాటు చేసి ఈ సమస్యలపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని డిమాండ్ చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ ఘటనలకు భాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముప్పిరితోట ఘటనపై సమగ్ర విచారణ జరిపించి హంతకులను కఠినంగా శిక్షించాలని, మిగితా ఇద్దరినీ వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. కేసు విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేయాలని, సాయి కుమార్ కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్, విప్లవ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌరహక్కుల సంఘం నాయకులు బొంకూరి లక్ష్మణ్, ఎన్. సత్యనారాయణ, పుట్ట రాజన్న, రెడ్డిరాజుల సంపత్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడండి

**- ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాలతో ప్రమాదాలకు చెక్ - సిపిఐ నగర కార్యదర్శి కె. కనకరాజ్**

**సూర్య-గోదావరిఖని**

పట్టణంలోని జిఎం ఆఫీస్ మూలమలుపు వద్ద గల రాజీవ్ రహదారిపై నిత్యం ప్రమాదాలు చోటు చేసుకోవడం జరుగుతుందని, రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిఎం ఆఫీస్ టర్నింగ్ వద్ద ప్రమాదానికి గురైన బూడిద ట్యాంకర్ ను, నిత్యం ప్రమాదాలకు గురవుతున్న రోడ్డును సిపిఐ నాయకులు సందర్శించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, జిల్లా పూర్వ కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ తో కలిసి కనకరాజ్ మాట్లాడుతూ ఆదివారం



రాత్రి జిఎం కార్యాలయం మూలమలుపు వద్ద బూడిద ట్యాంకర్ అదుపుతప్పి పల్టీ కొట్టడంతో రహదారిపై రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. పట్టణంలోని గంగానగర్ నుండి రామగుండం బి-పవర్ హౌస్ గడ్డ వరకు అవసరం ఉన్నచోట ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని సిపిఐ పార్టీ అనేక సంవత్సరాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ కనీస స్పందన లేకపోవడం బాధాకరమని అన్నారు. బసంత్ నగర్ వద్ద టోల్ గేట్ ఏర్పాటుచేసి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నప్పటికీ ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గంగానగర్ నుండి రామగుండం వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలను చేపట్టాలని లేనిచో టోల్ గేట్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, టోల్ గేట్ వసూళ్లను నిలిపివేసే వరకు పోరాడుదాం కనకరాజ్ హెచ్చరించారు. వీరి వెంట సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మడికొండ ఓదమ్మ, నగర కార్యవర్గ సభ్యులు టి.రమేష్ కుమార్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతుకు తీవ్ర గాయాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పరిధిలోని ఊషన్నపల్లి గ్రామ శివారులో కారు ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బండ మల్లారెడ్డి అనే రైతుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్లారెడ్డి తన ద్విచక్ర వాహనంపై ఊషన్నపల్లి నుంచి లక్ష్మీపూర్‌కు వెళ్తుండగా గ్రామా శివారులో పెద్దంపేట గ్రామానికి చెందిన కారు అతివేగంగా వచ్చి ఎదురుగా ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలై య్యాయి. స్థానికులు క్షతగ్రాత్తున్ని కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స జరిపి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా స్వాములకు సామూహిక భిక్ష

**- నిరుపేద స్వామికి ఆర్థిక సహాయం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలో శ్రీ కోదండ రామాలయం, సాయిబాబా కళ్యాణ మండపంలో గిరిజన రాకేష్, దొంతుల హరికృష్ణ, లింగం ప్రదీప్ లు కలిసి ఆంజనేయ స్వాములకు సామూహికంగా భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓ నిరుపేద స్వామికి గిరవెన రాకేష్ ఆర్థిక సహాయం అందించారు.

## నేడు పెద్దపల్లిలో ఉగాది కవి సమ్మేళనం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో మంగళవారం ఉగాది కవి సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు ఉదయ సాహితి జిల్లా అధ్యక్షుడు శ్రీదాస్యం లక్ష్మయ్య పెద్దపల్లి జిల్లా రచయితల సంఘం కన్వీనర్ ఏలేశ్వరం వెంకటేశం కో కన్వీనర్ బుర్ర తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయ సాహితి,పెద్దపల్లి జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సాయంత్రం నాలుగు గంటలకు ఈ కవి సమ్మేళనం నిర్వహించబడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కవి సమ్మేలనంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందించి సన్మానం చేయడం జరుగుతుందని జిల్లాలోని ఔత్సాహిక కవులు రచయితలు తప్పకుండా హాజరుకావాలని వారు పేర్కొన్నారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడులో సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రార్థన నిర్వహించే ఈద్గా వద్ధకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి ముస్లింలను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లింలు పాల్గొన్నారు.

## అంకిత భావంతో సాంబయ్య విస్తృత సేవలంధించారు

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. అన్న ప్రసన్న కుమారి**

**సూర్య- పెద్దపల్లి రూరల్**




ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాఘవాపూర్‌లో సాంబయ్య మండల ఆరోగ్య విస్తరణ అధికారిగా గత 3 సంవత్సరాలనుండి అంకిత భావంతో విస్తృత సేవలంధించారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ధికారి అన్న ప్రసన్న కుమారి అన్నారు. సాంబయ్య పదవి విరమణ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా.మమత అధ్యక్షతన రాఘవాపూర్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖా అధికారి డా.అన్న ప్రసన్న కుమారి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం డిఎంహెచ్వో మాట్లాడుతూ అనుభవమున్నా అధికారులను చూసి మిగతా సిబ్బంది చాలా నేర్చుకోవాలన్నారు. సాంబయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యం సి హెచ్.ప్రోగ్రాం అధికారిని డా.శ్రీవాణి, జిల్లా మలేరియా అధికారి డా శ్రీరాములు, జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డా.కిరణ్ కుమార్, జిల్లా అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం ఆఫీసర్ డా.రాజమొగిలి,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాల్వశ్రీరాంపూర్ శివారులోని ఈద్గా వద్ద మండలంలోని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని చిన్న పెద్ద తేడా లేకుండా ఉదయాన్నే ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్ద చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య,మాజీ సర్పంచ్ మాదాసి సతీష్‌తో పాటు పలువురు నాయకులు ఈద్గా వద్ద చేరుకొని ముస్లిం సోదరులకు ఆలింగనం చేస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునిర్, మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్, మదీనా కమిటీ అధ్యక్షులు గౌరమియా, ఉపాధ్యక్షులు రహీం, కార్యదర్శి అబ్దుల్ ఖదీర్, సహాయ కార్యదర్శి నోఫీల్, కోశాధికారి ఖదీర్, ముస్లిం పెద్దలు, మత గురువులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరం అంటే హిందూ ముస్లిం క్రైస్తవుల కలయికతో ఉన్న నగరం

## - మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరం అంటే హిందూ ముస్లిం క్రైస్తవుల కలయికతో ఉన్న నగరం అని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.సోమవారం రోజున రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలోని రేకుర్తి ఈద్గా వద్ద ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులను కలిసి వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ.. పవిత్రమైన రమజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఒక నెల రోజులపాటు కఠినమైన ఉపవాస దీక్షతో ఉండి ఈరోజు పవిత్రమైన రమజాన్ పండుగ నిర్వహించుకుంటున్నారని ప్రతి సంవత్సరం జరుపుకునే విధంగానే నేడు కూడ నగరవ్యాప్తంగా ఈద్గాల వద్ద వద్ద ముస్లిం సోదరులు ప్రార్థన జరుపుకొని పండుగ చేసుకున్నారని తెలిపారు. ఈ నగరంలో అందరు మతస్థులు కోరుకునేది కేవలం అభివృద్ధి మాత్రమేనని, భావితరాలకు బంగారు భవిష్యత్తు ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి జీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, స్థానిక డివిజన్ మాజీ కార్పొరేటర్ సుదగోని మాధవి- కృష్ణ గౌడ్, మాజీ కార్పొరేటర్లు ఏదుళ్ళ



రాజశేఖర్, దిండిగల మహేష్, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, నగర బి ఆర్ఎస్ మైనార్టీ శాఖ అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, బిఆర్ ఎస్ నాయకులు జెల్లోజీ శ్రీనివాస్, నవాజ్ హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని'లో ఘనంగా రంజాన్ వేడుకలు

## -ఉపవాసం, ప్రార్థన దాతృత్వానికి అంకితం -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

పవిత్ర రంజాన్ పండుగను సోమవారం రామగుండం నియోజకవర్గంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నారు. ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరి కొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపు కున్నారు. మసీదులు, ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వందల సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. నమాజు అనంతరం స్నేహితులు, బంధుమిత్రులు ఆలింగనాలు చేసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ మేరకు రంజాన్ సందర్భంగా పట్టణంలోని శారద నగర్, రామగుండం పట్టణం, ఎన్టీపీసీ, ఫోరింక్లయిన్ ఈద్గాల వద్ద



వేరు వేరుగా నిర్వహించిన వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని ఉపవాసం, ప్రార్థన దాతృత్వానికి అంకితం చేయబడినవని వివరించారు. ఈ నెలలో ముస్లింలు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండడం ద్వారా వారు ఆధ్యాత్మిక పునరుజ్జీవనం, దేవునికి దగ్గరవ్వడానికి ఒక మార్గమని అన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేలు కలయికే పవిత్ర రంజాన్ అని పండుగ విశిష్టత రాజ్ ఠాకూర్ చెప్పుకొచ్చారు. రామగుండం నియోజకవర్గం లోని ఈద్గాలు, ఖబ్రస్థాన్ ల అభివృద్ధికి రూ.4 కోట్లు, షాదీ ఖానా కు రూ.2కోట్ల నిధులు విడుదల అయ్యాయని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రామగుండం ప్రాంతాన్ని మాంచెస్టర్ నగరంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**

అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో మండల సోమవారం వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. చిన్నా పెద్దా, బీదా, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంజాన్ నమాజులో పాల్గొన్నారు. శాంతి, సామరస్యాలకు ప్రతీకగా నిలిచే తెల్లని నూతన వస్త్రాల్లో ఈద్గా మైదానం వద్దకు ఉదయం చేరుకున్న ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందోత్సాహాలతో ఈద్ముబారక్ శుభాకాంక్షలు అందజేసుకున్నారు. అదేవిధంగా ఈద్గా వద్ద స్థానిక ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,ముస్లిం సొదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ రంజాన్ అల్లాహ్‌కు ఎంతో ఇష్టమైనదని, ప్రతి ముస్లిం రంజాన్ నెలలో అత్యంత నియమనిష్టలతో ఉపవాసదీక్ష ఆచరిస్తారన్నారు. అల్లా దీవెనెలు అందరిపై ఉండాలని పవిత్ర రంజాన్ మాసంలొ ముస్లింలు ఉపాస దీక్ష చేసి ప్రపంచంలో శాంతి నెలకొనాలని కోరుకుంటారని అల్లా కృపా రైతులపై ,వ్యవసాయంపై ఉండి వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రజల ఆకాంక్షలు తీర్చాలని అల్లా నీ వేడుకున్నట్లుగా తెలిపారు. అల్లా దయతో అన్ని మతాలవారు సోదరభావంతో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీని మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రాచారి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి,మజీద్ అధ్యక్షులు షర్ఫుద్దీన్,ముఫ్తీ నదీమ్ మౌలానా,ఎండి.తాజుద్దీన్,పిట్టల మధు, నెల్లి మురళి, గౌస్ ఖాన్, మహమ్మద్ అజర్, ఆసిఫ్, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రంజాన్ వేడుకలు

### - రంజాన్ వేడుకలలో పాల్గొన్న అడ్లూరి

**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను సోమ వారం ఘనంగా జరుపు కున్నారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల



కేంద్రంలోని స్థానిక ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద గల వక్స్ బోర్డు స్థలంలో ఏర్పాటు చేసిన ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భగా మైనార్టీ సోదరుల తెలిపిన వక్స్ బోర్డ్ స్థల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా అర్హులైన ప్రతి పేదవారికి యువ వికాసం కింద రుణాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో

## పదవి విరమణ పొందిన ఏఎస్ఐ ఘనంగా సన్మానించిన సిసిఎస్ పోలీసులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమీషనర్ లోని సిసిఎస్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్ఐ వీరయ్యను సిసిఎస్ అధికారులు, తోటి ఉద్యోగులు సోమవారంనాడు ఘనంగా



సన్మానించి వీడ్కోలు పలికారు. పదవి విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబంతో సమయం గడపాలన్నారు. సిసిఎస్ ఏసిపి కాశయ్య, ఏఎస్ఐ వీరయ్యకు పూలమాలవేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్సైలు శేఖర్,నాగరాజులతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

### - 5వ తేదీలోగా కార్యాలయాల్లో అందజేయాలి

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలోని అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ లతోపాటు మైనార్టీ వర్గాలు అయిన ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ్, జైన్ మరియు పార్శిలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు.అర్హత, ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఓబి ఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ »»http://tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులు, పూరించిన దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, హార్డ్ కాపీ, అవసరమైన పత్రాలను జత పరిచి గ్రామీణ ప్రాంతాలలో వారైతే ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న మండల ప్రజాపాలన సేవా కేంద్రంలో, పట్టణ ప్రాంతాల వారైతే మున్సిపల్ కార్యాలయంలో ఉన్న ప్రజాస్ పాలన సేవా కేంద్రాల్లో సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నుస్తులపూర్ గ్రామంలోని మజీద్ లో మక్కా మజీద్ ప్రెసిడెంట్ సయ్యద్అలియుద్దీన్ అహ్మద్‌కి ముస్లిం పెద్దలకు సోదరీ సోదరీమణులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు. కాంగ్రెస్ నాయకులు తిమ్మాపూర్ మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోగురి నరసింహారెడ్డి కో ఆప్షన్స్ సభ్యుడు తాజుద్దీన్, నిస్సార్,రఫిక్, షన్, సద్దాం,నేహాల్ బాబాయ్, రావుల కృష్ణ గౌడ్,గుంటి మధుకర్, వరాల అనిల్, కొంగల సతీష్, సాగర్,రమేష్ చింటూ,బుర్ర వెంకటేష్ గౌడ్, సందీప్ , సయ్యద్ షౌకత్ అలీ బాబు పటేల్ నిహాల్ హుస్సేన్ జుబీర్ జమీల్ జునేద్ మీరు మమ్మద్ సోహెల్ తాజముల్, ఇబ్రహీం సత్తార్ షాను నజీర్ యూనిస్ బాబాయ్ తాజుద్దీన్ మొయిబ్ సాజిద్ కాసిం సయ్య ద్ హుస్సేన్ ఇస్మాయిల్ కులస్తులు పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేశారు

## హుజురాబాద్ లో రెండు దుకాణాలలో చోరీ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో సోమవారం తెల్లవారుజామున రెండు దుకాణాలలో చోరీ జరిగింది. బాధితుల కథనం ప్రకారం హుజురాబాద్ పట్టణం లోని అన్నపూర్ణ థియేటర్ చౌరస్తాలో పోరండ్ల సమ్మయ్యకు చెందిన రాఘవేంద్ర కిరాణం, జనరల్ స్టోర్ షట్టర్ తాళాలు పగలగొట్టి దుకాణంలోని కౌంటర్ లో ఉన్న 25 వేల నగదును, ఇతర విలువైన కిరాణా సామాన్లను ఎత్తుకెళ్లినట్లు, వరంగల్ రోడ్డులోని పరమేశ్వర ఎలక్ట్రికల్, వైన్డింగ్ దుకాణంలో షట్టర్ తాళాలు తీసి కౌంటర్ లో దాచిన రూ. 25 వేల నగదు, ఐదు తులాల వెండిని దొంగిలించారు. కాగా ఎలక్ట్రికల్ షాప్ వద్ద అమర్చిన సీసీ కెమెరాలలో గుర్తు తెలియని దొంగ తెల్లవారుజామున 3.30 నిమిషాలకు తాళాలు తెరిచే దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అన్నపూర్ణ చౌరస్తాలోని రాఘవేంద్ర కిరాణం వద్ద 2.30 నిమిషాలకు చోరీ జరిగినట్లు సీసీ కెమెరాలో రికార్డయింది. ప్రధాన రహదారి పై ఉండే దుకాణాలలో దొంగతనాలు జరగడం పట్ల పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చోరీ సమాచారం తెలుసుకున్న హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ రెండు దుకాణాలలో జరిగిన చోరీ గురించి బాధితులను తెలుసుకొని సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.



# సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## - ఢిల్లీలో జాతీయ కమిషన్‌కు వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్, నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ లకు సోమవారం సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, డిజిఎం(ఫారెస్ట్) బానోత్ కర్ణ నాయక్, గౌరవ అధ్యక్షుడు గోళ్ళ రమేష్ లు వినతి పత్రం అందచేశారు. ఢిల్లీలోని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్, జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ కార్యాలయాలలో నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్, నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ లను వారు మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందించి శాలువాతో సన్మానించారు. సింగరేణిలో దళిత గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గత మూడు సంవత్సరాల నుంచి సింగరేణిలో రోస్టర్ రిజిస్టర్లు తనిఖీ చేయకపోవడం



గురించి, జీవో నెంబర్-2 ప్రకారం ప్రమోషన్లలో రిజర్వేషన్ కు సంబంధించిన "అడిక్వసి" అనే నిబంధన వల్ల జరుగుతున్న నష్టం గురించి, జీవో నెంబర్-34 ప్రకారం ఉద్యోగం రావాల్సిన వారికి జరుగుతున్న అన్యాయం గురించి, అనేకమంది గిరిజన ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల గురించి చర్చించారు. ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన కమిటీలు రోస్టర్ రిజిస్టర్ ల పేరుతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాలలో ఆన్ డ్యూటీ మీద తిరిగి తమ సొంత అజెండాను అమలు పరచడం తప్ప యాజమాన్యం నిర్దేశించినట్లుగా, సింగరేణి సంస్థలో ఉన్న ఎస్సీ ఎస్టీ ఖాళీల పై రిపోర్టు సమర్పించకుండా లక్షల రూపాయలను టీఏ, డీఏ ల రూపంలో దుర్వినియోగం చేస్తూ దళిత గిరిజన ఉద్యోగులకు తీరని ద్రోహం చేస్తున్న విషయాన్ని వివరించారు. అదే విధంగా సింగరేణిలో కొంతమంది అధికారులు కూడా విభజించు పాలించు అనే పద్ధతిన ఎస్సీ అసోసియేషన్ లో మరియు ఎస్టీ అసోసియేషన్ లో వారికి నచ్చిన గ్రూపును మాత్రమే ప్రోత్సహిస్తూ సింగరేణి సిఎండి కి కూడా తెలియకుండా దళిత గిరిజన ఉద్యోగుల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న విషయాన్ని తెలిపారు. దీనిపై స్పందించిన నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్, నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ లు మాట్లాడుతూ అతి త్వరలో ఢిల్లీలో హియరింగ్ ఏర్పాటు చేసి సింగరేణి యాజమాన్యాన్ని పిలిపించి సమస్యలు కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



## ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలుపుదల చేయాలి

**-సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బి.అశోక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలుపుదల చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బి.అశోక్ అన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ కి వ్యతిరేకంగా ఏప్రిల్ 8వ తారీఖున హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ 8వ కాలని ఐఎఫ్టీయూ కార్యాలయంలో గోడ పత్రికలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి. అశోక్. మాట్లాడుతూ ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో ఆదివాసులు పై జరుగుతున్న హింస, దౌర్జన్యాలు, ఎన్కౌంటర్ పేరుతో జరుగుతున్న హత్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో సహజ సిద్ధంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను కార్పొరేట్ కంపెనీలకు చౌకగా కట్టబెట్టేందుకే ఆదివాసులను అవసరమైతే బలవంతంగా ఖాళీ చేయించి ఆ వనరులన్నీ బీజేపీ అనుకూల కార్పొరేట్ శక్తులకు ఇవ్వడం కోసం కుట్రలు చేస్తుందని బీజేపీ పాలనలో హత్యాకాండ, క్రూరత్వానికి పరాకాష్ట, గత మూడు సంవత్సరాల నుండి హిందుత్వ శక్తులు మరింత దూకుడుగా వ్యవహరిస్తూ పనిచేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పాసిస్టు విధానాలకు నిరసనగా ఏప్రిల్ 8వ తేదీన జరిగే ప్రజా ధర్నా కార్యక్రమానికి మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, ప్రజాస్వామిక వాదులు తో పాటు అన్ని వర్గాల ప్రజలు హాజరై ఎన్డీఏ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనను ఎండ గట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ చందు, ఆర్.మదనన్న, కె.రాజేశ్వరి, ఈ.లింగయ్య, నాగరాజు, కొమరమ్మ, రజిత, లక్ష్మి, ఈ.ప్రకాష్, రేశ్వంత్, తుపాకి రాయమల్లు, పాల్గొన్నారు.

## ప్రభుత్వం విప్ కు కృతజ్ఞతలు తెలిపిన దేవాలయ కమిటీ

**సూర్య - కథలాపూర్**

మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో దేవాలయ కమిటీ సభ్యులు సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. పది రోజుల క్రితం ఆలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణం కావాలని అడగానే వెంటనే మంజూరు చేసి రూ: ఐదు లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేయడంతో ఆలయ కమిటీ చైర్మన్ పాయికారి మురళి, సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## బీసీల పోరు గర్జన విజయవంతం చేయండి

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని, తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ తో ఏప్రిల్ 2న దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబే ద్కర్ విగ్రహం ముందు బీసీల పోరు గర్జన గోడ పత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో అమలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎంపీలు బండి సంజయ్, ఈటల రాజేందర్, లక్ష్మణ్ లపై గురుతర బాధ్యత ఉందన్నారు. కుల గణన, తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు బీసీల పక్షాన బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నీలం శ్రీనివాస్, పోలుదాసరి సాయి కుమార్, దేవునూరి చంద్రమౌళి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాస రవి, గుర్రాల చంద్రమౌళి, జంగపెల్లి చిన్న శ్రీనివాస్, సుంచు శ్రీనివాస్, నర్సింగం, కొండపాక శంకర్, చిదురాల సదయ్య, అనిల్ గౌడ్, దీకొండ రమేష్, దాసరి రామస్వామి, దాసరి రామచంద్రం, కూనమల్ల రాజనర్సు, మట్ట రాజయ్య లు పాల్గొన్నారు.

## ఆత్మీయ పలకరింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలం సిద్దిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని బుర్రకాయల పల్లెకు చెందిన సజ్జనపు సుగుణమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపిటిసి బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యులతో కలిసి వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, ఆత్మీయంగా పలకరించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, గుంజపడుగు నవీన్ తో పాటు కుందారపు సత్యం, ఒడ్నాల కొమురయ్య, సామ్రాట్ రాజేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్వోటు జిఎంగా పదోన్నతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి కి సోమవారం పదోన్నతి లభించింది. కొత్తగూడెం లోని హెచ్ఆర్ డి జిఎం గా పదోన్నతి కల్పించారు. కాగా ఈయన మే నెలాఖరున రిటైర్డ్ అవుతున్నారు. పదోన్నతి వచ్చిన రఘుపతి ని జిఎం కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ముస్లిం సోదరులకు స్వీట్స్, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**సూర్య ధర్మపురి:**




రంజాన్ పండగ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం ఇండియన్ ఫార్మసీ, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఫార్మసీ ఆవరణలో సుమారు 2000 మంది ముస్లిం సోదర సోదరీమణులకు స్వీట్స్, లడ్డూలు, మజ్జిగ ప్యాకెట్స్, గ్లూకోజ్ ప్యాకెట్స్, చల్లటి త్రాగునీరు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫార్మసీ మేనేజ్మెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీలకు తాగు నీరు పంపిణీ

**సూర్య కోరుట్ల టౌన్**



ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక అల్లమయ్య గుట్ట ప్రాంతంలో గల ఈద్గ వద్ద ప్రార్థనలు చేపట్టిన మైనార్టీ సోదరులకు ఆదర్శ విద్యాలయంలో చదివిన పదవ తరగతి విద్యార్థులు ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో తమ గురువు స్వర్గీయ అల్లె సంగయ్య జ్ఞాపకార్థం తాగు నీటిని పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కటుకం మహదేవ్, దగ్గుల నరసయ్య కటుకం ప్రసాద్, భోగ నవీన్ నామాల రాకేష్, ద్యావనపెల్లి శ్యామ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ సీతారామాంజనేయ ఆలయ కమిటీ ఎన్నిక..

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని కళ్యాణ సీతారామాంజనేయ ఆలయ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా గరిపల్లి దేవరాజు, ఉపాధ్యక్షుడిగా భూత చిన్న శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సామల హమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా వీటూరి సతీష్, కోశాధికారిగా నేరెల్ల కృష్ణ హరి లను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పెద్దలతో కలిసి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 6వ తేదీన జరిగే శ్రీరామనవమి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గడ్డం దేవయ్య, మాడుగుల మల్లేశం, దర్శనాల లింబాద్రి, భూత శ్రీనివాస్, బోయిని రవి, మాడుగుల లక్ష్మీరాజం, నీలం రాజేష్ బాబు, నూతన కమిటీ సభ్యులు గుగులోతు తిరుపతి, జక్కుల నరేష్, తోట అజయ్, గుమ్మడి రాజేశం, దేశరాజు కుమార్, మద్దివేని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మనవత్వం చాటుకున్నా చందుర్తి పోలీస్

**సూర్య చందుర్తి**



విధి నిర్వహణలో భాగంగా వేములవాడ నుండి చందుర్తి కి అటువైపుగా వెళ్తున్న చందుర్తి ఎస్సై బి అంజయ్య సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి వెంకటేశ్వర్లు, మరిగడ్డ బస్టాండ్ లో నివాసం ఉంటున్న కాటికాపర్ల కులం కు చెందిన ఒక మహిళ గాయలతో ఉండడం చూసి , 108 అంబులెన్స్ ద్వారా చికిత్స కొరకు హాస్పిటల్ కి తరలించారు. వైద్య ఖర్చుల నిమిత్తం చందుర్తి ఎస్ఐ బి అంజయ్య సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వెంటనే స్పందించి, వైద్య ఖర్చుల నిమిత్తం వేయి రూపాయలు ఆర్థిక సహాయం చేసిమానవత్వం చాటారు.

## వకీల్ పల్లి గని లో ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ2 డివిజన్ వకీల్ పల్లి గని లో టింబర్ మెన్ గా విధులు నిర్వహించి సోమవారం ఉద్యోగ విరమణ పొందిన తాటికొండ లింగయ్య ని గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులు మరియు ఉద్యోగులు శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో 39 సంవత్సరాలు విధులు నిర్వహించి అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి పదవి విరమణ పొందడం గొప్ప విషయమని గని మేనేజర్ రవి కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, రక్షణ అధికారి రామ్ కుమార్, డివైపిఎం శ్యామ్ ప్రసాద్, జిఎం కమిటీ సభ్యులు మామిడి మహేందర్, ఫిట్ సెక్రెటరీ బొంత రాజు, మరియు వకీల్ పల్లి గని ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నగర సుందరీకరణకు సహకరించండి

## - నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:** రామగుండం నగర సుందరీకరణకు స్థానిక పరిశ్రమలు సహకరించాలని స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కోరారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఇక్కడి నగరపాలక సంస్థ కార్యాలయంలో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్.సి.ఎల్, మున్సిపల్ అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణ శ్రీ తో కలిసి సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, నిధుల కొరత రాకుండా చూసుకుంటటానని అధికారులు పనుల్లో వేగం పెంచాలని సూచించారు. వేసవి కాలంలో మంచి నీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, నగరంలో పూర్తి స్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్లు నిర్మించడానికి డిపిఆర్ లు తయారు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.



రామగుండం పట్టణంలో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో 27 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఫ్లై ఓవర్, డబల్ రోడ్డు తో ఆ ప్రాంతం త్వరలో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్డు కూడా త్వరలో పూర్తి కానున్న%శీ%దున ఇరువైపులా ల్యాండ్ స్కేపింగ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గోదావరిఖని పట్టణ శివారు లోని సమ్మక్క-సారలమ్మ జాతర స్థలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అన్నారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, 2వ మోరీ, ఫైవింక్లయిన్ మోరీ లను కలుపుతూ రోడ్డు నిర్మించాలని చెప్పారు. ఈ రెండు వంతెనల వద్ద వర్షా కాలంలో నీళ్ళు నిలవకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన అన్ని చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, శ్రీరామ నవమి పురస్కరించుకొని కోదండ రామాలయం లో నిర్వహించే వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. టియుఎఫ్ఐడిసి, 15 వ ఆర్థిక సంఘం నిధులు, అమృత్ తదితర పథకాలకు సంబంధించి ప్రతిపాదించిన పనుల పురోగతిని సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, సింగరేణి ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, ఆర్ఎఫ్ సిఎల్ డిజిఎం రమేష్ ఠాకూర్, సీనియర్ మేనేజర్ వెంకటరెడ్డి, సింగరేణి ఎస్ఈ (సివిల్) వర ప్రసాద్, సీనియర్ ఈఈ లలిత, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సూర్యనారాయణ, నగర పాలక సంస్థ ఈఈ రామన్ , వివిధ విభాగాల అధికారులు తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తాఫా, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

నాలుగు ఇసుక ట్రాక్టర్లు జెసిబి ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా చిన్న రాత్ పెల్లి గ్రామ శివారులో హుస్సేన్ మియా వాగులో రాత్రిపూట జెసిబి సహాయంతో ఇసుకతీస్తూ ట్రాక్టర్లలో తరలిస్తుండగా ఇసుక ట్రాక్టర్లను వాగులో అక్రమంగా ఇసుక తోడుతున్న జెసిబిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## విధులలో చేరిన జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ మణిదీప్ రెడ్డి

**సూర్య సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లో ఆర్జీ-3 జిఎం కార్యాలయంలో సోమవారం జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ గా చందుపట్ల మణిదీప్ రెడ్డి విధులలో చేరారు. ఈయన ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, ఎస్టేట్ ఆఫీసర్ కలవేన ఐలయ్య ను కలిసి విధులలో చేరారు. మంథనికి చెందిన ప్రముఖ అడ్వకేట్, సింగరేణి హైకోర్టు అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ చందుపట్ల రమణ కుమార్ రెడ్డి కుమారుడు.

## సింగరేణి లో 77 మందికి పదోన్నతులు

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 77 మంది అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. మైనింగ్ లో శీలం కవీంద్ర కు, ఎండి.జాకీర్ హుస్సేన్, ఈ.తిరుపతి, పి.శ్రీరంగ రెడ్డి, జి.కళ్యాణ్ రామ్, కోలగూర కిషన్ కు పదోన్నతులు కల్పించారు. దీంతో పాటు అన్ని విభాగాలలో అధికారులకు పదోన్నతులు కల్పించారు.

## ఫ్రెండ్లీ మ్యాచ్ లు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

### - అడ్రియాల ఎస్ఓటు జీఎం బండి సత్యనారాయణ

**సూర్య సెంటినరీ కాలనీ**



ఫ్రెండ్లీ మ్యాచ్ లు విద్యార్థుల మధ్య స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని అడ్రియాల ఏరియా ఎస్ఓటు జీఎం బండి సత్యనారాయణ అన్నారు. సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో సెంటినరీ కాలనీ,ఎన్.టీ.పీ. సీ శ్రీ చైతన్య స్కూల్ అండర్-16 క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు పోటీ తత్వం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. గెలుపోటములు, సహజమని ఎప్పుడూ ఒకే తీరుగా ఆట ఆడాలని, ఓడితే ఆట మరింత మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం పోటీతత్వం పెరిగి oదని, దానికి అనుగుణంగా మనం కూడా ప్రతిరోజు క్రికెట్ ప్రాక్టీస్ చేస్తూ పోటీ పడాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉదయం పూట గ్రౌండ్ కి వచ్చి వ్యాయామం చేయాలని అన్నారు. దీనివల్ల మన ఆరోగ్య పరిస్థితి తో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. సెంటినరీ కాలనీ కెప్టెన్ పల్లె సాక్షిత్ రావ్ రెండు జట్టుల ప్లేయర్స్ కు పెన్నులు బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పీవీరావు,బుర్ర తిరుపతి,చింతం రమేష్,మాజీ వార్డ్ మెంబర్ తన్నీరు ప్రదీప్, పాలేటి రవి పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో బొగ్గు రవాణా చేసిన ఓసీపీ-1 సి.హెచ్.పి

### - ఉద్యోగులను అభినందించిన ఆర్జీ-3 జీఎం

**సూర్య సెంటినరీ కాలనీ**

2024-25 సంవత్సరంలో రామగుండం-3 ఏరియా సి.హెచ్.పి. ద్వారా ఒక్క రోజులోనే అత్యధికంగా అనగా రైలు మార్గంలో 30,839 టన్నుల బొగ్గు రవాణా చేసిన సి.హెచ్.పి. అధికారులను, ఉద్యోగులను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేది 30.03.2025 నాడు ఉగాది రోజున ఈ రికార్డు సాధించడం సంతోషకరమన్నారు. ఈ ఒక్క రోజులోనే 15 రైల్వే రేకుల ద్వారా ఎన్.టి.పి.సి. సంస్థకు 30,839 టన్నుల బొగ్గును రవాణా చేయడమే కాకుండా, రోడ్డు మార్గం ద్వారా 200 టన్నుల బొగ్గును రవాణా చేసి మొత్తం రామగుండం-3 ఏరియా నుంచి 31,039 టన్నుల బొగ్గును రవాణా చేసేందుకు కృషి చేసిన అధికారులను, ఉద్యోగులను, కార్మిక సంఘ నాయకులను వారు అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ఉద్యోగులందరూ కలసి కట్టుగా పని చేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు.



## మంథని రెడ్డి చెరువు శిఖం భూమి కబ్జా

### - రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పరిశీలించాలి

**సూర్య మంథని**



మంథని మండలం రెడ్డి చెరువు శిఖం భూమి పూర్తిగా కబ్జాకు గురి కావడం జరిగింది. ఈరోజు కాకర్లపల్లి గ్రామ దళితులు ఇట్టి భూమిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ, రెడ్డి చెరువు శిఖం భూమి కి ఆనుకొని ఉన్న కొంతమంది రైతులు శిఖం భూమి మీద కన్ను వేసి అర్ధరాత్రి దొంగ చాటున ట్రాక్టర్లతో సాగు చేసి దాదాపు చెరువు శిఖం భూమిని మొత్తం కబ్జా చేశారని అన్నారు. గతంలో ప్రభుత్వం కాకర్లపల్లి గ్రామ దళితులకు కొంత ప్రభుత్వ భూమిని దళితులకు ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డుల్లో ఉన్నదని పట్టాలు ఇవ్వాలని అనేకమార్లు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన పట్టాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. పక్కన ఉన్న రైతులు యదేచ్ఛగా భూమిని ఆక్రమిస్తే అట్టి అక్రమార్కులపై ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. సంబంధిత రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కబ్జాకు గురైన రెడ్డి చెరువు శిఖం భూమిని పరిశీలించి కబ్జా గురైన భూమిని స్వాధీనం చేసుకొని హద్దులు వెయ్యాలని ఆక్రమించిన కబ్జాదారులపై చట్టపరమైనచర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రెవెన్యూ రికార్డుల్లో ఉన్న విధంగా కాకర్లపల్లి గ్రామ దళితులకు భూములు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రెడ్డి చెరువు సంరక్షణ కోసం గ్రామస్తులను అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంథని రామ్ చందర్ ,బోసెల్లి శంకర్, బూడిద బానయ్య, బోసెల్లి సది , మంథని సమ్మయ్య, మంథని సాగర్, బూడిద రవీందర్ , రాంగళ్ళ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రంజాన్ సందర్భంగా హిందూ యువకుల మజ్జిగ పంపిణీ

**సూర్య చొప్పదండి**

చొప్పదండి ఈద్గా మైదానం వద్ద రంజాన్ ప్రార్థనలకు వచ్చిన ముస్లిం సోదరులకు చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ వారు మజ్జిగ పంపిణీ చేశారు.తద్వారా మత సామరస్యతకు ప్రతీకగా నిలిచారు.రంజాన్ సందర్భంగా ఈద్గాలో ప్రముఖులను కలిసిన అలై బలై చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జిట్ట కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, ఎలిగేటి చంద్రశేఖర్, చిట్యాల శ్రీకాంత్ రామగిరి శివకృష్ణ, పిట్టల మహేష్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు.

### - ఆనందోత్సాహాల మధ్య రంజాన్ పండుగను జరుపుకున్న ముస్లింలు.

**సూర్య చిగురుమామిడి**



చిగురు మామిడి మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయా గ్రామాల్లోని ఈద్గాలలో ఈద్ నమాజ్ ను ఆచరించారు. మండలంలోని ఇందుర్తి ఉల్లంపల్లి కొండాపూర్ చిగురు మామిడి ముదిమాణిక్యం బొమ్మనపల్లి తదితర గ్రామాల్లో ఆనందోత్సవాల మధ్య ముస్లిం కుటుంబాలు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను కనుల పండుగగా జరుపుకున్నారు. గత 29 రోజులపాటు పవిత్రమైన ఉపవాస దీక్షలు పాటించి అల్లాహ్ మెప్పుకోసం చివరి రోజైన శవ్వాళ నెల మొదటి రోజును ఈద్-ఉల్-ఫితర్ పండగ రోజున ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించారు. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా కుల మతాల కతీతంగా శాంతి సామరస్యం పరిఢవిల్లాలని ప్రతి మనిషి లోపల మానవత్వ బీజాలు జనజీవాలు పునర్జన్మ నివ్వాలని ఒక మనిషి సాటి మనిషి పట్ల ప్రేమ అనురాగం గౌరవం మర్యాద ఇచ్చిపుచ్చుకునేలా ప్రతి ఒక్కరికి జ్ఞానోదయం కలిగించాలని అల్లాహ్ ను ముస్లింలు ప్రార్థించారు. ఈద్ ముబారక్ అంటూ ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పరమత సహనం పాటిస్తూ మనిషి మానవత్వ కోణంలో జీవించాలని శాంతి సందేశాన్ని ముస్లిం మత గురువులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మస్జిద్ కమిటీల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు వివిధ పార్టీల నాయకులు ముస్లిం సోదరులను ఈద్గాల వద్ద కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాచపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా మూడెత్తుల మల్లేష్

**సూర్య ఇల్లందకుంట**



కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా డీసీసీ అధ్యక్షులు కవ్వంపెల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు సోమవారం ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల నియామకాన్ని చేపట్టారు. అందులో భాగంగా రాచపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా మూడెత్తుల మల్లేష్ నియమితులయ్యారు. వారికి నియామక పత్రాన్ని కాంగ్రెస్ నాయకులు అందజేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.